GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

THE క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 22 -06-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రకృతిని ఆస్వాదిస్తూ నిత్యం యోగాసనాలు చేయడం వల్ల ఎలాంటి వ్యాధులకు గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం డీఈఓ, డీఎంహెచ్ఓ, ఆశవర్కర్ల ఆధ్వర్యంలో బంజారాహిల్స్ కేబీఆర్ పార్కులో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ఆయన పాల్గొని యోగాసనాలు చేశారు.



మిగతా 2లో



# చెత్త తరలింపులో చిత్తశుద్ధి ఏది...?

త్రాగునీటి బావి పక్కనే డంపింగ్ యార్డ్ లో తలపిస్తున్న చెత్త...!

అసలే సీజనల్ వ్యాధుల భయం..అవేమి అధికారులకు పట్టవా.. ?

రోడ్డు బాగాలేక బావి దెగ్గర చెత్త వేశారంటున్న పంచాయతీ కార్యదర్శిని...!

సమస్య పరిష్కరించాలని కోరుతున్న నారేగూడ గ్రామస్తులు...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు..అలాంటి గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాల్సిన చెత్త తరలింపులో ప్రత్యేక అధికారితో పాటు పంచాయతీ కార్యదర్శిని విఫలమవుతున్నారు. చెత్త తరలించాల్సిన

మిగతా 2లో

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తా..

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
- పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 225 కోట్లు.
- 110 కోట్ల రూపాయలతో ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి రహదారుల నిర్మాణం.

8లో

# చెత్త తరలింపులో చిత్తశుద్ధి ఏది...?

విషయంలో చిత్తశుద్ధి లేక వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం నారేగూడ గ్రామంలో డంపింగ్ యార్డ్‌లో వెయ్యాల్సిన చెత్తను గ్రామ ప్రజలకు అవసరాల నిమిత్తం వాడుకొనే మంచినీటి బావి పక్కనే వేస్తూ ప్రజారోగ్యంతో పాటు వాతావరణాన్ని గుల్ల చేస్తున్నారు. రోజు అవసరాలు నిమిత్తం ఇదే బావి నుండి తమ ఇంటింటికి నీరు సరఫరా అవుతుందని అలాంటి మంచినీటి బావి పక్కనే గ్రామంలోని చెత్తను వేస్తూ డంపింగ్ యార్డ్ లా మారుస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య గురించి పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కరించలేదని గ్రామస్తులు చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా గ్రామానికి సరఫరా అయ్యే మంచినీటి బావి పక్క నుండి చెత్తను తొలగించి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నామని గ్రామస్తులు చెప్పుకొచ్చారు.

**వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భయం..!**

ముందే వర్షాకాలం. డంపింగ్ యార్డ్ కు తరలించాల్సిన చెత్తను తరలించకుండా త్రాగునీటి బావి పక్కన చెత్తను వేయడంతో పారిశుద్ధ్యం లోపించి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, బావి దగ్గర పేరుకుపోయిన చెత్తతో తీవ్ర దుర్వాసన వస్తుందని దోమలు, ఈగలు వృద్ధి చెందుతున్నాయని పట్టించుకోవాల్సిన అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బావిలో నీరు గ్రామానికి ఇంటింటికి సరఫరా అవుతాయని ఇప్పటికైనా అధికారులు మంచినీటి బావి దగ్గర డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న చెత్తను తొలగించాలని గ్రామస్తులు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



**బావి దగ్గర వేసిన చెత్తను తొలగిస్తాం...!**

గ్రామంలో బావి దగ్గర వేసిన చిత్త సమస్య గురించి గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని, డంపింగ్ యార్డ్ కు వెళ్లే రోడ్డు వర్షానికి బురద మయంగా మరి ఇబ్బందిగా ఉండడంతో బావి దగ్గర చెత్త పంచాయతీ కార్మికులు వేయాల్సి వచ్చింది. బావి దగ్గర వేసినటువంటి చెత్తను రెండు రోజుల్లో తొలగించి సమస్య పరిష్కరిస్తాం.

నారేగూడ పంచాయతీ కార్యదర్శిని - శోభ...!

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు, జీవన శైలిలో సమతుల్యతకు యోగా ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, దినచర్యలో భాగంగా యోగాను భాగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం గడిపేందుకు ప్రభుత్వం ఆశ వర్కర్లకు శిక్షణ ఇస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, డీఈవో రోహిణి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా అధికారులు, ఆశవర్కర్లు, వైద్యశాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**సనాతన ధర్మంలో యోగా భాగం**

యోగా అనేది సనాతన ధర్మంలో భాగమని స్వామి రామ్‌దేవ్ బాబా అన్నారు. దీన్ని ప్రస్తుతం 200 దేశాల్లో 200 మంది ప్రజలు అనుసరిస్తున్నారని తెలిపారు. కురుక్షేత్రంలో పతంజలి యోగాపీఠం, హర్యానా యోగా కమిషన్, హర్యానా ఆయుష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో హర్యానా సీఎం నాయబ్ సింగ్‌సైనీ తదితరులు పాల్గొన్నారు.

**యోగా డేలో తోపులాట నర్సింగ్ విద్యార్థినికి అస్వస్థత**

గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా డే కార్యక్రమంలో తోపులాట చోటుచేసుకుంది. గాంధీ దవాఖానకు చెందిన నర్సింగ్ విద్యార్థిని స్వల్ప అస్వస్థతకు గురైంది. వివరాల్లోకి వెళితే.. శనివారం ప్రభుత్వం గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి అథ్లెటిక్



స్టేడియంలో నిర్వహించిన యోగా డే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారందరికి అల్పాహారం ఏర్పాటు చేశారు. టిఫిన్ అయిపోవడంతో మళ్లీ మరో ట్రాలీలో తీసుకొచ్చారు. కాగా టిఫిన్ కోసం టోకెనులతో వేచి ఉన్న వారు ఒక్కసారిగా ఎగబడ్డారు. ట్రాలీ వద్ద తోపులాట చోటుచేసుకుంది. ఈ తోపులాటలో గాంధీ నర్సింగ్ విద్యార్థిని నజీమాను మెడ, కడుపుపై తొక్కడంతో అస్వస్థతకు గురైంది. అధికారులు వెంటనే ఆమెను కొండాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. సిటీస్కాన్‌కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో నజీమాను పరీక్షించిన వైద్యులు అవసరమైన వైద్య చికిత్సలందించి ఆరోగ్యం నిలకడగా ఉండటంతో డిశ్చార్జ్ చేశారు.





## ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ వర్ధంతి

- పేద విద్యార్థులకు పాఠ్య, నోటు బుక్కుల పంపిణీ
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు దివంగత కాంగ్రెస్ నాయకుడు పాండు ముదిరాజ్ పదవ వర్ధంతి సందర్భంగా శనివారం ఫతేనగర్ భగత్ సింగ్ పార్కులోని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫతేనగర్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా విద్య అందిస్తుంటే ప్రైవేటు పాఠశాలలు రూ.వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ సామాన్యులను ఇబ్బందికి గురి చేస్తున్నా కొందరు తల్లిదండ్రులు పాఠశాలకు పిల్లలను తీసుకెళ్లేందుకు కొందరు బస్సులలోకి వచ్చి ప్రైవేటు పాఠశాలల పంపించాలని ప్రచారం చేస్తున్నారన్నారని తెలిపారు. అనంతరం ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లక్ష్మయ్య, టీపీసీసీ సెక్రటరీ ప్రోటో కాల్ కమిటీ సభ్యుడు సూరజ్ కుమార్ తివారి, కె. రాజు, కె. రమేష్, నర్సింగ్ రావు, చిటకోరు కృష్ణ, మధు, ప్రకాష్ ముదిరాజ్, అస్లాం, శివ చౌదరి, రమణ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి

- నివాళులర్పించిన అశ్వంత్ కుమార్

**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం తెలంగాణ ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వీ స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య కార్యకర్తలు పర్వత సతీష్ కుమార్, అనిల్ కుమార్, లక్ష్మణ్, నర్సింగ్, జోగు కిరణ్, ప్రసాద్, కార్తీక్ పాల్గొన్నారు.



# సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే మర్రి కృషి

**మహనీయుల విగ్రహాలు ఏర్పాటుని అడ్డుకోవాలని చూస్తున్న కార్పొరేటర్ శ్రవణ్**

**విగ్రహాల ఏర్పాట్లలో రాజకీయం తగదు :తుపాకుల జనార్ధన్**



క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తానంటే మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ కుమార్ అడ్డుకోవడం సిగ్గుచేటని టిఆర్ఎస్ నాయకుడు తుపాకుల జనార్ధన్ తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న సఫిల్గుడా మినీ ట్యాంక్ బండ్ పై బడుగు బలహీన వర్గాలకు చెందిన మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. విగ్రహాల ఏర్పాటు వలన వారి ఆశయాలను భవిష్యత్ తరాలకు తెలిసే విధంగా ఉంటుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తుంటే స్థానిక కార్పొరేటర్ మాత్రం అడ్డుకాలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చేసే పనికి అభినందించాల్సింది పోయి కార్పొరేటర్ శ్రావణ్ విగ్రహాలు ఏ విధంగా పెడతారో చూస్తా తప్పకుండా అడ్డుకొని తీరుతా అనే విధంగా హెచ్చరించడం ఆయన అగ్రకుల అహంకారానికి నిదర్శనం అని తెలిపారు. బీసీలు, ఎస్సీలను భావితరాలు గుర్తుంచుకునే విధంగా చేస్తున్న పనికి కార్పొరేటర్ అడ్డు తగలడం సమంజసం కాదన్నారు. కార్పొరేటర్ అగ్రకుల అహంకారి అని చిన్న జాతుల పట్ల ఏ మాత్రం గౌరవం లేని వ్యక్తి ఒక కార్పొరేటర్ గా ఎన్నిక కావడం దురదృష్టకరమని అన్నారు. శ్రావణ్ చేస్తున్న చర్యలకు బుద్ధి చెప్పి ప్రజాక్షేత్రం నుంచి పారదోలే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. చేతనైతే ప్రజలకు సేవ చేయాలని, చేతకాకపోతే ఇంట్లో కూర్చో అంతేగాని ఇతరుల పెద్దలపట్ల మీ అహంకార ధోరణి ప్రజలపై రుద్దడం సరైన పద్ధతి కాదన్నారు. మీకు బుద్ధి చెప్పే రోజు వస్తుందని దీనిపై అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు స్పందించి వారి వైఖరిని తెలియజేయాలని కోరారు.

# ఆర్థిక సహాయం అందజేసిన యశీల్ గౌడ్



భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన ఉడుత వెంకటేష్–లావణ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో శస్త్రచికిత్స (ఆపరేషన్) చేయించుకున్నారు. శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేసిన చేసిన టిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశీల్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆకుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ముల్లె నాగేంద్రబాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ కార్యదర్శి మర్రి వెంకటేశం, యూత్ అధ్యక్షులు వినయ్ కుమార్, మచ్చ కాశీనాథ్, బరిగే నరేష్, అరముల్లా నర్సింహ, గణేష్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారత్ అందించిన అమూల్యమైన బహుమతి యోగా

గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండల కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ " అనే నినాదంతో వాసవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మ జాగరణ కర్యవాహ శ్రీ వల్లాల సత్తయ్య పాల్గొన్నారు వారు మాట్లాడుతూ. యోగ మనిషికి ఎంత అవసరం అనేది ప్రపంచానికి భారత్ అందించిన అమూల్యమైన బహుమతి యోగా అని అన్నారు. తదనంతరం యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రెసిడెంట్ పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంపటి సురేష్, మోపు దయాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాపరి నాగిరెడ్డి, బీజేవైం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, శక్తి కేంద్రంవించర్గె ఇమ్మడి నాగరాజు, మదురి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కాశీ శ్రీను, సిరిపురం ఆంజనేయులు, చీనూరి యాదయ్య, కోటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ప్రపంచానికి భారత్ అందించిన అమూల్యమైన బహుమతి యోగా**

గుండాల క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధం చంద్రకళ మాట్లాడుతూ మనసు శరీరాల అపూర్వ సంగమంలా మనిషి మలిచే మహత్తర ప్రక్రియ పతంజలి మహర్షి మన భారతదేశానికి అందించిన యోగా ప్రక్రియ నేడు విశ్వవ్యాప్తమయిందని తెలియజేశారు. ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలంటే యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. బాలరాజు, జె. రామకృష్ణ, కె. రవి, ఆర్. భాగ్యలక్ష్మి, స. ఉపేందరావు, యం. కృష్ణయ్య, పి. ఝాన్సీ రాణి, యండి. నిజాం, జి. శిరీష, ఐ. కవిత వీరితో పాటు స్థానిక పిహెచ్సి డాక్టర్ హైమావతి, ఏఎన్ఎం స్వర్ణలత, మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.





# రేషన్ డీలర్లు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలి

**ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన పట్టణ బిజెపి నాయకులు**

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఇస్తున్నటువంటి రేషన్ బియ్యాన్ని మూడు నెలలకు సరిపడా ఒకేసారి ఇస్తున్న తరుణంలో కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని లబ్ధిదారులను మళ్లీమళ్లీ తిప్పుకుంటున్నారని రేషన్ డీలర్లు సమయపాలన పాటించే విధంగా చూడాలని కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో శ్రీను ను వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ బియ్యం ఇచ్చినప్పుడు లబ్ధిదారులకు రసీదులు ఇవ్వట్లేదని చివరి లబ్ధిదారుడు వరకు రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరేషన్ షాప్ లో బియ్యం అందుబాటులో ఉంచాలని, ప్రతి రేషన్ షాపు వద్ద ప్రధానమంత్రి ఫోటో కనపడేలా పెట్టాలని కోరారు. బియ్యం తూకంలో అవకతవకలు జరగకుండా చూడాలని సూచించారు. ఈనెల 30వ తేదీ చివరి రోజు కాబట్టి ఆ రోజు రేషన్ షాపులు పూర్తిగా తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్ రెడ్డి, బోడ నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్, రూరల్ మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్, సీనియర్ నాయకులు కుడుముల రాంరెడ్డి, కృష్ణ, బాలరాజ్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు అభిగౌడ్, కొల్లూరి శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, బూత్ అధ్యక్షులు రాఘవేందర్ సాగర్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయం: జేపీసీ వెంకన్న



క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం అనునిత్యం పోరాడిన యోధుడు, తెలంగాణ ఉద్యమంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకం ప్రొఫెసర్ జయశంకర్ అని తెలంగాణ ఉద్యమ నాయకుడు ,మల్కాజ్గిరి నియోజకవర్గ బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు జేపీసీ వెంకన్న పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా శనివారం మల్కాజ్గిరి చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న జయశంకర్ పుట్టుక తెలంగాణ కోసం వారి యొక్క ఆలోచన తెలంగాణ కోసం అనుక్షణం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వ్యక్తి అని ఆయన సేవలు గుర్తు చేశారు. ఆయన ఉద్యమ స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని తెలిపారు. తెలంగాణ ఉద్యమం, మలిదశ ఉద్యమంలో కూడా జయశంకర్ సలహాలు సూచనలు ఆచరణలతోనే తెలంగాణ సాధ్యమైందని కొనియాడారు. ఆయన ఉద్యమ స్ఫూర్తి నేటి తరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏకే. మురుగేష్, ఉపేందర్, రామచెర్ల నర్సింగ్, ఖలీల్, సిద్ది రాములు, కృష్ణ గౌడ్, ఎస్ నర్సింగ్, బాబురావు, సైదుల్, కృష్ణ, ఉస్మాన్, బిక్షపతి, వెంకటేష్, జనార్ధన్, నవీన్, శ్రీకాంత్, మురళి, విష్ణు, సాయి గౌడ్ ,సుమన్, అనిల్, వినీత్, మధు, విజయ్, రాజేష్, బాలు, వాసు నాయకులు పాల్గొన్నారు.




## మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంతో పాటు మండలంలోని మరికొన్ని గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమగ్ర భాగస్వామ్య ప్రణాళిక గ్రామసభ 2024-2025 సంవత్సరానికి సంబంధించిన సోషల్ ఆడిట్ ను గ్రామపంచాయతీ ఆవరణలో డిఆర్పి కరుణాకర్ చదివి వినిపించారు. గ్రామానికి 29 లక్షల 75 వేయిల 668రూపాయలు ఉపాధి హామీ పథకంలో గ్రామానికి రాగ అందులో పనుల కొరకు 28 లక్షల 26వేయిల 752 రూపాయలు ఖర్చు కాగా. ఇంకుడు గుంతలు ఇతరత్రా సామాగ్రి కొరకు 1లక్ష 48, వేయిల 916 రూపాయలు గ్రామానికి ఖర్చు అయినాయని తెలిపారు, రెవెన్యూ ప్లాంటేషన్ పశువుల పాక, అరకు తోటకు ఖర్చులు అయ్యాయని సోషల్ ఆడిట్లో తెలియజేశారు. పండ్ల తోటలు పెట్టుకునే సన్నకారు రైతులు వారు ఎవరైనా ఉంటే ఇంకా కూడా అవకాశం ఉందని పెట్టుకోవాలని ఉంటే వారి పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ దయాకర్ రెడ్డి, వివిఎస్ఏ సందీప్, టెక్నికల్ అసిస్టెంట్ పల్లవి,కారోబార్ గంజి వెంకటేశం, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వడ్లకొండ మల్లేష్,దాయ సురేష్ పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాటేపల్లి గ్రామానికి చెందిన అరవింద్ కు 36వేలు రూపాయలు,కాటేపల్లి తండాకు చెందిన బామన్ చోద బాయికి 12వేలు రూపాయల చెక్కును అందజేసినట్లు ఆయన తెలిపారు.నిరుపేద రోగులకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా ఉందని తెలిపారు.నిరుపేద రోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యశ్రీ,ముఖ్యమంత్రి సహాయనిధి పథకాలతో ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు.నియోజకవర్గంలో అనారోగ్యబారిన పడిన వారిపై ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు ప్రత్యేక శ్రద్ధవహించి ఆదుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీనాయకులు చిప్ప మోహన్,మల్లప్ప పటేల్,మొహిద్దీన్ పటేల్,మొగులా గౌడ్, పర్వయ్య,గంగా గౌడ్,ఇస్మాయిల్ పటేల్,శంకర్,యూసుఫ్ పటేల్,రామ్ చందర్, సంగయ్య,హాజీ,పాండు,బార్యా నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యోగ మానవాళికి గొప్ప వరం

### ౨- ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండల లో పలుచోట్ల యోగా దినోత్సవం సందర్భంగా ఉరుమడ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మరియు చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు . అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే యోగా కార్యక్రమాలు చేయించడం జరిగింది ఆసనాలు వేయించి మెడిటేషన్ చేయించారు విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్ల పంపిణీ చేశారు. పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈరోజు మన చిట్యాల మరియు ఉరుమడ్ల పాఠశాలలో ఈ యొక్క యోగ కార్యక్రమాలు చేసుకోవడం చాలా సంతోషకరమని, మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే మెడిటేషన్ అన్నారు. వర్తమానంలో పొందే ఆనందం కూడా ఈ క్రియలో భాగమన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా హ్యాపీనెస్ ప్రతి ఒక్కరికి అందించాలని దృఢసంకల్పంతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ యోగ మెడిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు. దీని ద్వారా ధ్యానం మరియు ఉచ్చ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారన్నారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కొనే శక్తి యోగ, మెడిటేషన్లకు



ఉన్నదని, విద్యార్థులు చదువులలో రాణించాలంటే ప్రతినిత్యం యోగా మెడిటేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉరుమడ్ల చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్ రెడ్డి, మాధవి, ఉరుమడ్ల గ్రామపంచాయతీ సెక్రటరీ ఉపేందర్, ఉపాధ్యాయులు స్వామి,లతీఫ్, నాగయ్య, ఎస్ వరుణ్ కుమార్, జి సరిత, సిహెచ్ శ్రీనివాస్, టీవీ ఎల్ నాగలక్ష్మి , ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటరీస్ పల్లపు శివ, పల్లపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల మున్సిపాలిటీలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల లోని మార్కెట్ యార్డ్ నందు బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్ ,కన్నీబోయన మహాలింగం, గంజి గోవర్ధన్ ,జయరాపు రామకృష్ణ ,కందటి చంద్ర రెడ్డి ,కంచర్ల శంకర్ రెడ్డి ,దామరోజు నాగరాజు ,నల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కోర్టు ఆర్డర్ తో స్టే - వ్యాకేట్ అయిపోయింది

**బాలానగర్, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భారీ భవనంపై తక్షణమే చర్యలు చేపట్టాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి శనివారం మధ్యాహ్నం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి ఓ.ఎస్. నెం : 97 ఆఫ్ 2024 లోని 2వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, 13వ అడిషనల్ ఫస్ట్ క్లాస్ జడ్జి, కూకట్ పల్లి వారి ఆదేశాల్లో పిటిషనర్ దారుడు అయిన ఆవుల రవీందర్ రెడ్డి కూకట్ పల్లి సర్కిల్ అధికారులు ఆకారంగా



అడ్డుతగుతున్నారని వేసిన టెంపరరీ ఇంజక్షన్ ను డిస్మిస్ చేసింది. ఇదే కాకుండా గతంలో ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్ ను వ్యాకేట్ చేసినట్లు తెలిపే కోర్టు కాపీని జోనల్ కమిషనర్ కు అందజేస్తూ పూర్తి వివరాలు వివరించారు. తక్షణమే కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అక్రమంగా నిర్మించిన భవనానికి వ్యాకేట్ నోటీసు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలోఘనంగ ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14 వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిచారు కొందుర్గు మండల బి ఆర్ ఎస్ నాయకులు, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో పాల్గొని సీమాంధ్ర పరిపాలనలో నాకు జరుగుతున్న ఆ న్యాయాలను, తెలంగాణ ప్రజలకు అనేక సందర్భాల్లో వివరించి , అనేక ఉద్యమ కార్యక్రమాల్లో పాల్గొని ఎన్నో పర్యాయాలు జైల్లోకి వెళ్లి, మలిదశ ఉద్యమంలో కేసీఆర్ వెంబడి ఉండి తెలంగాణ రావడానికి ముఖ్య కారకులైన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రావడం కంటే ముందే చనిపోవడం బాధాకరంఅని అయినా కూడా తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడూ జయశంకర్ సార్ ని గుర్తుపెట్టుకుంటారు అని అన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు దర్గా చంద్రయ్య, రైతు మండల మాజీ కోఆర్డినేటర్ రెడ్డి నర్సింలు, మాజీ సర్పంచ్ ఆగిరాల గూడెం భీమయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు బి. శ్రీకాంత్ గౌడ్, శ్రీరంగాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్లందారీ యాదయ్య, లాల పేట బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మక్తల యాదయ్య , ధోరేటి రాజు, పుట్టపాటి శ్రీనివాస్, కబీర్ కృష్ణ, ఎండీ, ముస్తఫా, లాల పేట హమ్మయ్య, పద్మారం కృష్ణ, కేశమోని శ్రీశైలం, ఎండి అడ్డు, కురువ రాజు, తదితరులు పాల్గొన్నారు...





# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి. ..బత్తుల శంకర్

**చౌటుప్పల్, (క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని నలంద డిగ్రీ కళాశాల చైర్మన్ బత్తుల శంకర్ అన్నారు. శనివారం కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులు సిగ్నేచర్ డే(విడిపోవడానికి చివరి కలయిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కళాశాల నుండి వెళ్లిపోతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప గొప్ప ఉద్యోగాలు సాధించి, కళాశాలకు, తల్లిదండ్రులకు గొప్ప కీర్తిని తీసుకురావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు తీపి గుర్తుగా తాము ప్రత్యేకంగా చేయించుకున్న టీ షర్ట్స్ పైన తమ ఫ్రెండ్స్ సిగ్నేచర్స్ ని చేయించుకొని దుఃఖంతో వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణు కుమార్, డైరెక్టర్స్ చిలువేరు దుర్గయ్య, కట్టెల లింగస్వామి, రాములు, లింగయ్య, నాగలక్ష్మి, మహేష్, విజయ రాణి, బాలరాజు, శ్రీవాణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి

- శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ
- సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్

**బాలానగర్, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోనీ బాలానగర్ మండలం లో శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలి అని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శోభన బస్ స్టాప్ లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీపీఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన మాట్లాడుతు శోభన బస్ స్టాప్ లో రోజు వందలాది మంది రోడ్లు దాటుతుంటారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక రోడ్ క్రాసింగ్ చాలా దూరం ఉండటం తో బ్రిడ్జి ఎక్కి క్రాస్ చేస్తూ చాలా ఇబ్బంది లు పడుతున్నారు. ఇప్పటి వరకు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. చాలా మంది క్షతగ్రత్తులు అయినారు. రోజు రాజుకాలని లోనీ వార్డ్ ఆఫీస్ దగ్గర ప్రభుత్వ స్కూల్ కీ ఫతేనగర్, గౌతమ్ నగర్, శోభన కాలనీ నుండి వస్తుంటారు. పిల్లలు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక పోవడం తో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. జీ హెచ్ ఎం సి నుండి వచ్చిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నీ అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేరోజ్ గూడ లో ఎవరికీ ఉపయోగం కానీ ప్రాంతంలో నిర్మాణం చేసి ప్రభుత్వ ధనం నీ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వెంటనే కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు శోభన బస్ స్టాప్ లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చెయ్యాలని హెచ్చరించారు. లేని పక్షం లో ప్రజలను వివిధ రాజకీయ పార్టీ లను కలుపుకొని ఆందోళన పోరాటాలు చేస్తాం అని హెచ్చరించారు. ప్రజా పాలన అంటే ప్రజలకు అవసరం అయిన వాటిని నిర్మాణాలు చెయ్యాలని అన్నారు.



# మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సైదా నాయక్ వినతి పత్రం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వెలిమినేడు గ్రామంలో ( పి ఎం శ్రీ ) ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రీజియన్ ఇండియా ఈ స్కూలును వెలిమినేడు గ్రామంలో గత ఏడాది క్రిందట ప్రారంభించడం జరిగింది . ఈ స్కూల్ లోకి 26 నెలల నుండిన పిల్లల కానుంచి ఆ స్కూల్ లోకి పంపిస్తున్నారు పిల్లల్ని అప్పటినుండి అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు తగ్గుముఖం పట్టడం మొదలైంది (పి ఎం శ్రీ ) అన్ని ఊర్లోకి అందుబాటులోకి రానున్నాయి రాకుండా కొంచెం అడ్డుకోవాలని మరియు చిట్యాల మండలంలోని ప్రైవేట్ స్కూల్లో దీటుగా అన్ని విధములుగా అన్ని పరికరాలతో ఆట వస్తువులతో ఫ్రీ ప్రైమరీ బుక్స్ లతో ఆటపాట ఆడియో బాక్స్ ద్వారా అభినయం విద్యా బోధన అంగన్వాడి కేంద్రాలలో వచ్చే పిల్లలకు అందియడం పౌష్టికారహాన్ని గుడ్లు బాలామృతము శారీరకంగా ఎదుగుదలకు బ్రెయిన్ డెవలప్మెంట్ కిల్స్ అందించడం కూడా జరుగుతుంది కానీ ప్రైవేట్ స్కూల్లోకి 36 నెలల నుండి పిల్లల్ని పంపిస్తున్నారు ( పి ఎం శ్రీ) స్కూల్లో కే మే 26 నెలలు నిండిన పిల్లల్ని పంపిస్తున్నారు ప్రైవేటు యాజమాన్యం బస్సు ఇంటింటికి అందుబాటులోకి తీసుకువచ్చి పిల్లల్ని బస్సులో ఎక్కించుకొని వెళ్లడం ద్వారా కూడా మరి అంగన్వాడీ కేంద్రంలోకి మూడు



నుండి ఐదు సంవత్సరాల పిల్లల్ని తీసుకోవలెను విద్యాబోధన నేర్పించాలి పిల్లలందరూ ప్రైవేటుకు పోవడం వలన అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు తగ్గుముఖం పట్టి అంగన్వాడి కేంద్రాలు మూత పడి సమయము పొంచి ఉన్నది కావున ప్రైవేటు స్కూళ్లకు కూడా ఐదు సంవత్సరాల నిండిన పిల్లల్ని తీసుకోవాలి అని ఒక జీవోను తేవాలి అని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ సైదా నాయక్ వినతిపత్రం అందజేయడం జరిగింది దాడి అరుణ ,అపర్ణ, ఆండాలు,సునీత,ధనలక్ష్మి ,కవిత ,లక్ష్మి, కృష్ణవేణి ,వరమ్మ, శోభారాణి ,జ్యోతి ,బుజ్జమ్మ , నాగేంద్రమ్మ ,కలమ్మ ,మమత తదితరులు పాల్గొన్నారు

# యోగా చేద్దాం - ఆరోగ్యంగా ఉందాం

- బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి
- కొందుర్గులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

**క్రైమ్. మిర్రర్ కొందుర్గు:** అంతర్జాతీయ యోగా దినోత్సవం కొందుర్గు మండల కేంద్రంలో మండల యోగా ఇన్చార్జి కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే శక్తి కేవలం యోగాకు మాత్రమే ఉందని, నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారత దేశ వారసత్వ సంపద అయిన యోగాను విశ్వవ్యాప్తం చేశారని, నేడు ప్రపంచంలోని 182 దేశాలలో యోగ అధికారికంగా నిర్వహించబడుతుందని అన్నారు. ప్రజలను యోగాపట్ల చైతన్యవంతులను చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయుటకు యోగా దోహదపడుతుందని అన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా ఆరోగ్యము, ఆనందము రెండూ



సిద్ధిస్తాయని, తద్వారా పౌరులు దైనందిన కార్యక్రమాలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు వెళ్లవచ్చునని సూచించారు. యోగాయే శరీరానికి దివ్య ఔషధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ గుండేటి శివారెడ్డి, బోయ శంకర్, బలవంత్ రెడ్డి, శ్రీశైలం పటేల్, బోయ అశోక్, చెన్నయ్య, రఘునాథ్ రెడ్డి, సురేష్, వీరణ్ణ, శేఖర్, శ్రీనివాస్, గణేష్, నరేందర్, బీజేవైఎం నాయకులు యాదయ్య, యాదగిరి, వంశీ, విక్రం , సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్

- ఉద్యమపాఠాలు నేర్పిన మహోపాధ్యాయుడు, జీవితమంతా తెలంగాణ కోసమే బతికిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్
- ఆచార్య జయశంకర్ చూపిన మార్గం, ఉద్యమ పాఠాలు, చైతన్యం యావత్తు తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయం
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంత కర్త, స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆంజనేయ నగర్ చౌరస్తాలో బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు భాశెట్టి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరై జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ చీకట్లు కమ్మిన తెలంగాణాలో ప్రత్యేక ఉద్యమాన్ని ప్రజ్వలింప చేసిన జ్వాల. ఆసమానతల సమాఖ్య రాష్ట్రం నుంచి తెలంగాణకు న్యాయం కోసం కొట్లాడిన గొంతు. ఐదు దశాబ్దాలుగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి మార్గ దర్శనం చేసిన ధ్రువతార. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి అని అన్నారు. తెలంగాణ కోసం రాజకీయ పక్రియ అనివార్యమని ప్రగాడంగా విశ్వసించారు. కానీ దాని ద్వారానే ప్రత్యేక తెలంగాణ సాధ్యం కాదని జీవితమంతా బోధించారు. తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా వ్యాప్తి చేసారు. ‘ మా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలి. మా తెలంగాణ మాగ్గావాలి ‘ అంటూ పోరాటం, అవగాహనా, రాజకీయ పక్రియ, ఈ మూడు ఏకకాలంలో జరగాలని, ఆ దిశగా నిత్యం తెలంగాణ ప్రజల్లో చైతన్య దివిటీని వెలిగించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తెలంగాణ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తూము వినయ్ కుమార్, టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు సప్పిడి భాస్కర్, బిసి ఐక్యవేదిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి ఒకరు ఆరోగ్యంగా జీవించాలంటే యోగాను ప్రతిరోజు ఆచరించాలి

**యోగా ద్వారా మనసుకు శరీరానికి ప్రశాంతత లభిస్తుంది**

**మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**కూకట్ పల్లి, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి స్వచ్ఛ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో శనివారం ఎన్ కేఎన్ఆర్ గార్డెన్స్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగాసనాలు నిర్వహించబడిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని యోగాభ్యాసంలో భాగస్వామ్యం అయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,"యోగ మన భారతీయ సంప్రదాయానికి చిరునామా. ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ యోగాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలి. యోగ ద్వార శరీరానికి చురుకుదనం, మనస్సుకు ప్రశాంతత కలుగుతుంది. యువత, పెద్దలు అందరూ యోగానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువ మోర్చా నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు, పలు కాలనీ అసోసియేషన్ సభ్యులు, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



# ఐబిఎస్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** దొంతాన్పల్లి ఐబిఎస్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ 'యోగ సంగమ్'గా ప్రకటించబడింది. దేశవ్యాప్తంగా 1,00,000లకుపైగా ప్రదేశాల్లో సమకాలీనంగా యోగా ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఐబిఎస్ క్యాంపస్‌లో తెల్లవారుజామునే విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా చేరి కామన్ యోగా ప్రోటోకాల్ (సి వై పి) ఆధారంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులు నిర్వహించారు. అర్హత పొందిన యోగా గురువులు దీనికి మార్గదర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమం శరీరం, మనస్సు, ఆత్మల సమన్వయాన్ని ప్రతిబింబించేలా సాగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో యోగా దినోత్సవాన్ని ప్రతిపాదించిన సందేశాన్ని గుర్తుచేసేలా ఇది నిలిచింది. ప్రశాంతత, ఏకాగ్రతతో కూడిన వాతావరణం అక్కడి విద్యార్థులు, సిబ్బందిపై



చక్కటి ప్రభావాన్ని చూపిందని అధ్యాపకులు తెలిపారు. ఈ ఉత్సవంలో వాప్స్ బృందంతో పాటు ఐబిఎస్ క్లబ్బులుసంకల్ప్, కైజెన్, ప్రయాస్, నజరియాపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా ఐబిఎస్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి యోగా వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని, ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని వెల్లడించారు.



# మీర్పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో యోగా దినోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మీర్పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో హర్ట్ ఆఫ్ లివింగ్ యోగా నిపుణులు వంశీకృష్ణ, పద్మలక్ష్మి, సందీప్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ యోగా కార్యక్రమంలో కమిషనర్ జ్ఞానేశ్వర్, రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ అసిస్టెంట్ నరసింహ, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రాము, కార్యాలయ సిబ్బంది, పరిశుద్ధ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# యుపిహెచ్ఎస్ లో యోగా డే

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ యోగ డే సందర్భంగా చార్మినార్ డివిజన్ పరిధి ఈడి బజార్ అప్పర్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో యోగా కార్యక్రమాలు నిర్వంచటం జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది యోగా యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రాణాయామం మరియు ఆసనాలు వేయటం వలన మంచి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందగలుగుతారని చెప్పటం జరిగింది. యోగా డే సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తూ అందరూ యోగా రోజులో ఒక భాగంగా నిర్వహించాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనంతరం యోగాలో కొన్ని ఆసనాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్స్ పద్మశ్రీ, ఏఎన్ఎమ్స్ పుష్ప, ప్రమీల, సలోమి, రమ్య, ల్యాబ్ టెక్నీషియన్ దేవి, స్టాఫ్ నర్స్ బుజ్జి, ఆశా కార్యకర్తలు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు జరిగింది.





# తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి కొత్తపల్లి జయశంకర్

**బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, జూన్ 21 (క్రైమ్ మిర్రర్) :** సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆజన్మ బ్రహ్మచారి కొత్తపల్లి జయశంకర్ సార్ అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. ప్రొఫెస్సర్ కొత్తపల్లి జయశంకర్ 14.వ వర్ధంతి సందర్భంగా శనివారం బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద ప్రొఫెస్సర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు మరువలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడి దూరం : పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల బాలాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన యోగ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి. పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక ఉల్లాసం కలిగి ఉండాలంటే శారీరక శ్రమ అవసరం ఉంటుందని ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో శారీరక శ్రమ అనేది లేకుండా పోయిందని అందుకోసం కనీసం ఒక అరగంట యోగ చేసినట్లయితే మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుందని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగ సాధన చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు, గ్రామస్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.. ఈ సందర్భంగా యోగాసనాలు వేయడం జరిగింది.. బొడిగే అశోక్, మాధగాని నరేందర్ గౌడ్, పగిల్ల బిక్షం, బొబ్బిలి యాదయ్య,కర్నాటి లింగయ్య,కూరెళ్ళ శివరామ్ పాల్గొన్నారు.





మీర్పేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజు ఆధ్వర్యంలో ప్రొ జయశంకర్ వర్ధంతి నందిహిల్స్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు రజాక్, జగల్ రెడ్డి, హోము నాయక్, సింగం రాజు, రమేష్, చెన్నారెడ్డి, పద్మ, మణెమ్మ తదితరులు పాల్గొన్నరు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## ప్రచారంపై ఉన్న శ్రద్ధ పారిశుధ్యం పై లేదు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా పథకాలను కేవలం ప్రచార మాధ్యమాల్లో నిలిపేందుకు మాత్రమే వినియోగిస్తున్నారని ఇది పూర్తిగా నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని బడంగ్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద చెత్త తొలగించకపోవడం అక్కడే చనిపోయిన కుక్కలు అస్తిపంజరాలుగా మారి ఉండటం, వాటి వాసనను పక్కనే ఉన్న కాలనీవాసులు భరించలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ దుస్థితిని స్వయంగా పరిశీలించిన రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి కమిషనర్పై మండిపడుతూ ఇది పూర్తిగా నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని అన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న అంతట పారిజాత నరసింహ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన చిరగోని నరసింహ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ గౌడ్ అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపిన ప్రకారం కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కాటం సత్తయ్య, పాల సంఘం డైరెక్టర్ మేడబోయిన అంజయ్య యాదవ్ సంఘం డైరెక్టర్ చిరగోని మల్లేష్, లింగయ్య, జంగయ్య, యాదయ్య, భిక్షమయ్య నరసింహ ,చంద్రయ్య, నరసింహ, గుడి సురేష్ గోలి నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ రాజ్యంలో పేదలందరికీ ఇండ్లు

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఏడు మోట్లపల్లిలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ లాస్య శ్రీ తో కలిసి నూతనంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు భూమి చేసిన ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు మంజూరు ఇవ్వకపోవడంతో నిరుపేదలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక 15 నెలలకే రేవంత్ రెడ్డి సర్కార్ నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేశారని ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ రాబోవు రెండు సంవత్సరాల్లో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాల అందరికీ ఇండ్లు మంజూరు చేపిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుముట్లపల్లి తాజా మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మండల నాయకులు



కడారి తిరుపతి, స్థానిక నాయకులు మేక తిరుపతిరెడ్డి, అంజి, ఆకుల కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి రజిని కుమార్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

# దేవరకొండ ఎస్ బి ఐ ఆధ్వర్యంలో యూనియన్ డే వేడుకలు

**యూనియన్ డే వేడుకలు ఘనంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో**

దేవరకొండ టౌన్ జూన్ 20 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు శుక్రవారం రోజు యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వి టి , సీఎం ఫణిదర్ కామ్రేడ్స్ తో కలిసి యూనియన్ ఫ్లాగ్ ఆవిష్కరించి, వై తారక్ నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం స్కూలు విద్యార్థులకు 80 మందికి స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ఎన్ వి టి మాట్లాడుతూ.... ఎంతోమంది యూనియన్ నాయకుల త్యాగఫలమే శుక్రవారం రోజు మనము మన హక్కులని సాధించు కుంటున్నామని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ ఉన్నత స్థాయికి చేర్చిన మహా నాయకుడు చిరస్మరణీయుడు యూనియన్ ఒక బుక్ ఆఫ్ ఇన్స్ట్రక్షన్స్ ఏర్పాటు చేసిన అమరజీవి అన్న తారక్ నాథ్ అన్న కి ఇవే మా నివాళులు. నేటి తరం నాయకులు వాటినీ అనుసరిస్తే చాలు మన యూనియన్




ఎప్పుడు ఉన్నత స్థాయిలో ఉంటుంది ముందుకు వెళుతుంది అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పాండు నాయక్,ఎన్ వెంకటరామ్, చరణ్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శాంతా నాయక్, సాయి కిషోర్, శ్రీనయ్య ,వెంకన్న, మనిషా, స్వాతి , నీరజ, ఖాజా, వెంకట్ ,పవన్ నాయుడు, జయప్రకాష్, సాయి, అనుదీప్, బాలస్వామి, కుమార్, సురేష్, చంద్రబాబు, కే వి ఎం, వెంకట్, కోటేశ్వరరావు, చక్రపాణి, శ్రీకాంత్, రాజకుమార్, కలమ్మ, ప్రవీణ్, దేవరకొండ, చింతపల్లి, మల్లెపల్లి, నాంపల్లి, గుడిపల్లి, చెరుకుపల్లి ,పులిచెర్ల శాఖల కామ్రేడ్స్ పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21:** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఒత్తిడిని జయించడానికి, సానుకూల దృక్పథాన్ని కొనసాగించడానికి యోగా ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, యోగా చేయడం వల్ల చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యరిత్యా మరియు మానసికంగా ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉండొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కైలాష్ మోహన్, డాక్టర్ సంతోష్, డాక్టర్ జగదీష్ మరియు స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మరియు ఆయుష్ సిబ్బంది పాల్గొని యోగ అభ్యసనాలు చేశారు.





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము చేపట్టిన వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మీర్పేట్ నగర పాలక సంస్థ ముందు మెప్మా ఆద్వర్యంలో స్టాల్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రములో మున్సిపల్ కమీషనర్ జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్ర ప్రకాష్, రెవిన్యూ అధికారి చంద్ర శేకర్ రెడ్డి, లక్ష్మయ్య, మహిళా సంఘు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



# 112సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో యోగ డే.


**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 :** అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం పురస్కరించుకొని సీఆర్పీఎఫ్ 112 బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతి యువకులతో పాటు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ దీపక్ కుమార్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన సంపద యోగాసనమని అన్నారు. మానసిక ఒత్తిడి జయించటం తో పాటు శారీరక బలాన్ని కూడా యోగా అందిస్తుందని అన్నారు. యోగా ద్వారా మనల్ని మనం నియంత్రించుకోవడంతో పాటు మన చుట్టూ ఉన్న సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతామో అధ్యయనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ దేశాలే యోగాన్ని గుర్తించాయని విద్యార్థి దశ నుండి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరు యోగాసనాలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది స్థానిక పౌరులు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక శ్రేయస్సు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** యోగ కేవలం వ్యాయామం మాత్రమే కాదని శరీరం ఆత్మ మధ్య సమన్వయాని సాధించే ఒక జీవనమని బడంగ్పేట్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి తెలిపారు. కమిషనర్ మరియు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశానుసారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగ ద్వారా మానసిక శారీరక శ్రేయస్సుతో పాటు పర్యావరణ సామరస్యాన్ని పెంపొందించే ఉద్దేశం, స్థిరమైన జీవనం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలతో యోగాను అనుసంధానించడం ముఖ్య లక్ష్యమని అందుకు ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని కమిషనర్ తెలిపారు. అనంతరం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్ ను కార్యాలయా అవరణంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎంసి శ్యాంసుందర్, డి ఈ వెంకన్న, రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటరి ఇన్స్పెక్టర్ వంకాయల యాదగిరి, టిఎంసి శంకర్, ఈ ఈ మౌనిక, వార్డు ఆఫీసర్లు, శానిటేషన్ సిబ్బంది, ఆర్పీలు మరియు ఎస్హెచ్జి మహిళలు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తా..






**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 :** అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆళ్లపల్లి మరియు గుండాల మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీదేవి పల్లి వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లిలో నూతనంగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గిరిజన బాలికల పాఠశాల మరియు వసతి గృహం మరియు 82 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బత్తిని శ్రీలత భర్త శ్రీధర్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గుండాల మండలం లింగగూడెం గ్రామం లో చీమల గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పల గుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య తండ్రి పేరు మల్లయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యాధునిక సదుపాయాలతో పేదవాడి పిల్లల భవిష్యత్తు ఆశయాలు నెరవేర్చే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. బోధన మరియు బోధనేతర సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత కచ్చితంగా వారి యొక్క సమస్యలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత సంవత్సరంలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఆళ్లపల్లి కస్తూరి బా గిరిజన వసతి గృహ పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం చూసుకుంటుందని, పేద విద్యార్థులు వారి భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా విద్య నేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి మరియు మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూనే, గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి మెరుగైన వైద్య సహాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు, పేద విద్యార్థుల సంక్షేమానికి 40 శాతం మిస్ చార్జీల పెంపు మరియు విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచింది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఈ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూనే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు పదివేల రూపాయలు ఇస్తే ఈ ప్రభుత్వం 12000 రైతు భరోసా ఇస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బొమ్మ ఇళ్లను చూపించి ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లకు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. ఆడబిడ్డ లేదా ఏ పేదవాడు ఇల్లు రాలేదని అసంతృప్తి చందనవసరం లేదని అర్హులైన ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఇది ఆరంభం మాత్రమే అని మంత్రి తెలిపారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రేగళ్ల నుండి మర్కోడు డబుల్ రోడ్డు నిర్మాణం మరియు ఆళ్ల పల్లి మండలం నుండి కొత్త వెంకటాపురం త్రీఫేస్ కరెంటు లైన్ లో మంజూరు చేపడతామన్నారు. ఆళ్లపల్లి కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తులు వచ్చినందున అధికారులు ఈ ప్రాంతంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో చూసి 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే వెంటనే కాలేజీ స్థాపనకు చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు మరియు గిరిజనేతరులను అటవీ శాఖ అధికారులు మరియు ఇతర అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మంత్రి ఆదేశించారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఇటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలియజేశారు.



## ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** పర్వేద ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం రైతులతో ఉపాధి హామీ కూలీలతో మరియు విద్యార్థులతో యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాసనాలు వేశారు. ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు మాట్లాడుతూ యోగ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎన్నో ఉపయోగాలున్నాయనీ ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా ఏకాగ్రతను పెంచుతుంది, శ్వాసకోశ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, శరీర దృఢత్వాన్ని పెంచుతుంది మరియు నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది అని అన్నారు. అంతే కాకుండా యోగా బరువు తగ్గడానికి సహాయ పడుతుంది, అలాగే శరీర బరువును నియంత్రించడంలో కూడా ఉపయోగపడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నర్సింలు రైతులు విద్యార్థులు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది

- మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, తూఫ్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో యోగ అభ్యసనాలను చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ మాట్లాడుతూ... యోగా అనేది మానవతను పెంచే సామూహిక ప్రక్రియ అని అన్నారు. యోగతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయాన్ని యోగాకు కేటా యించాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఘనంగా జడ్పీహెచ్ఎస్ లింగోజిగూడెంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లింగోజిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది యోగాసనాలను చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ... శారీరక, మానసిక వికాసం కొరకు యోగా ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి గంటసేపు యోగాభ్యాసం చేయాలని సూచించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పలు రకాల యోగ భంగిమలతో ఆసనాలను వేసి విద్యార్థుల చేత చేయించారు.

# యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన నరేంద్ర మోదీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు యోగా ప్రాధాన్యతను ప్రపంచానికి మరలా గుర్తుచేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి అధ్యక్షత న నంది హిల్స్ లో ధ్యాసనీ తిరుపతి రెడ్డి నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ రెడ్డి మాట్లాడుతూ మన ఆరోగ్యకరమైన సమతుల్యమైన జీవన దిశగా ఈ యోగా ప్రణాయామాన్ని నిరంతరంగా కొనని ాగించాలని యోగాను ప్రపంచానికి ప్రధాన నరేంద్ర మోదీ పరిచయం చేశారని తెలిపారు. అనంతరం అధ్యక్షుడు బిక్షపతి చారి మాట్లాడుతూ యోగా డే కార్యక్రమాన్ని నిర్వహించిన తిరుపతి రెడ్డికి మరియు యోగ మాస్టర్లు కి ప్రత్యేక ధన్యవాదాలు, భారీ సంఖ్యలో విచ్చేసిన ప్రతీ యొక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ మాజీ ఫ్లోర్




లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కీసర హరినాథ్ రెడ్డి, కీసర కృష్ణారెడ్డి, ఇంద్రావతి రవి నాయక్, చెవ్వ శ్రావణ్ జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్, బీజేవైఎం నాయకులు మన్యం రవీందర్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, దంతోజు ప్రభాకర్ చారి, శివ కుమార్ చారి, చంద్రశేఖర్ చారి, మోహనా చారి, మురళీ కృష్ణమాచారి, కోట్ల గోపాల్, చందు, సత్యనారాయణ గౌడ్, ఉపేందర్ బిజెపి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# మోడీ పాలనలో వ్యవసాయ కార్మికులకు, పేదలకు, కౌలు రైతులకు రక్షణ లేదు





**యాదాద్రి భువనగిరి(క్రైమ్ మిర్రర్):** మోడీ ఆర్థిక విధానాలవల్ల, వారి పాలనలో వ్యవసాయ కార్మికులు, పేదలు, కవులు రైతులు 60 వేల మంది ఆత్మహత్యలు చేసుకున్నారని వారికి రక్షణ లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ ఆరోపించారు. ఉపాధి హామీకి నిధులు కోత పెట్టి కార్పొరేట్ శక్తులకు మాత్రం పెద్ద ఎత్తున సబ్సిడీలు ప్రకటించారని విమర్శించారు. ఈ మోడీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు కార్మికులు రైతాంగము సంఘటితంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు శనివారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ వేముల మహేందర్ 4వ వర్ధంతి సందర్భంగా మహేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో " వ్యవసాయ కార్మికులు, ఉపాధి – పాలకుల వైఖరి " పై నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా వెంకట్ పాల్గొని మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం బాగుండాలంటే యోగ ఒకటే కాదని ప్రజలందరికీ తినడానికి పోషక హారము ఉండాలని, ప్రభుత్వం పౌష్టికమైన హారము అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో పేదలకు పనిచేసి బతకడానికి పని దొరకడం లేదని సరైన హారం లేదని దీనితో అనేక మంది పేదలు అనారోగ్యాలకు గురై చనిపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 380 కోట్ల పని దినాలు ఉంటే ఈ సంవత్సరం 280 కోట్ల పరిధినాలకు కుదించారని అన్నారు. ఉపాధి హామీ ఎత్తివేతకు మోడీ చేస్తున్న కుట్రలను వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు దేశంలో ప్రజలకు కొనుగోలు శక్తి పడిపోతుందని నిత్యవసర వస్తువుల వినియోగంలో 100 దేశాల కన్నా మన దేశం వెనుకబడి ఉన్నదని ఆవేదన వెలిబుచ్చారు. మోడీని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త కొత్త విధానాలతో మచ్చిక చేసుకుని భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు. మతం పేరుతో జనం మోడీ ప్రభుత్వానికి అణిగి మణిగి ఉండాలని చూస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి, లౌకిక తత్వానికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వామపక్షవాదులు, లౌకిక శక్తులు, ప్రజాతంత్ర వాదులు సంఘటితంగా ఐక్యంగా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని వెంకట్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1 కోటి 50 లక్షల ఎకరాల మిగులు భూములు ఉన్నాయని ఆ భూములన్నింటినీ భూమి లేని ప్రతి పేద కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే ఆత్మగౌరవం ఉంటుందని, పేదరికం పోతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా అందుతాయి, బ్యాంకు రుణాలు కూడా వస్తాయని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి పేదలకు ప్రభుత్వ భూములను పంచాలని, సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, గుంటోజు శ్రీనివాసాచారి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌల్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తిరెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి పమండల కార్యదర్శి కల్లూరి రామచంద్రం,ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రాధారపు మల్లేశం,సిలివేరు ఎల్లయ్య, బొజ్జ బాలయ్య, గాడి శ్రీను, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కొండపురం యాదగిరి,బోయ యాదయ్య,మానే సాలయ్య, చింతకాయల నర్సింహా, పద్మ ,అంజయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మైసోల్ల నరేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, కొండూరు సత్తయ్య, కల్లూరి ముత్యాలు, ఏటెల్లీ నరసింహ,తదితరులు పాల్గొన్నారు.